మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

## విశాఖలో ఇండియా-యూరప్ బిజినెస్ పార్టనర్షిప్ రౌండ్ టేబుల్




2లో..

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 143 శుక్రవారం 14 - 11 - 2025 పేజీలు: 8 వెల: 4



# విశాఖలో ఇండియా-యూరప్ బిజినెస్ పార్టనర్షిప్ రౌండ్ టేబుల్

- సుస్థిరాభివృద్ధిపై భారత్-యూరప్ సంయుక్త సహకార చర్చలు
- పలు దేశాల ప్రతినిధులు, పరిశ్రమల అధిపతులు పాల్గొన్న సమావేశం






మన గళం, విశాఖపట్నం : సీఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా విశాఖపట్నంలో నిర్వహించిన ఇండియా-యూరప్ బిజినెస్ పార్టనర్షిప్ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హజరయ్యారు. భారత్-యూరప్ దేశాల మధ్య సుస్థిరాభివృద్ధి, పరిశ్రమల విస్తరణ, పెట్టుబడి అవకాశాలపై ఈ సమావేశంలో కీలక చర్చలు సాగాయి. ఆర్మేనియా ఆర్థిక వ్యవహారాల మంత్రి గివార్గ్ పొపాయాన్ తో పాటు నెదర్లాండ్స్, ఫ్రాన్స్, జర్మనీ, ఆర్మేనియా తదితర యూరప్ దేశాలు నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశం ద్వైపాక్షిక పెట్టుబడి సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా కొనసాగినట్లు అధికారులు తెలిపారు. పర్యావరణ అనుకూల టెక్నాలజీలు, శుభ్రమైన శక్తి, గ్రీన్ మాన్యుఫ్యాక్చరింగ్, ఇన్నోవేషన్ రంగాల్లో భారత్-యూరప్ దేశాల మధ్య సహకారం విస్తరించే అవకాశాలను పరిశ్రమల వర్గాలు విశ్లేషించాయి. ఏపీ రాష్ట్రంలో పారిశ్రామిక వాతావరణం, పెట్టుబడిదారులకు అందిస్తున్న అవకాశాలను సీఎం చంద్రబాబు సమావేశంలో వివరించారు. భారత్ ఫోర్జ్ వైస్ ఛైర్మన్ అమిత్ కళ్యాణి, పలు దేశాల వ్యాపార సంస్థల ఛైర్మన్లు, సీఈఓలు, సీఐఐ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యూరప్ దేశాలతో వ్యాపార-పరిశ్రమ రంగాల్లో కొత్త ఒప్పందాలు, సంయుక్త పెట్టుబడులకు ఈ రౌండ్ టేబుల్ మార్గం సుగమం చేయనుందని పరిశ్రమల నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# చంద్రబాబు ఇంకా నా ఆశీస్సులు తీసుకోలేదు

- కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు
- మెడికల్ కాలేజీల పీపీపీ విధానంపై ఘాటు విమర్శలు



మన గళం, అమరావతి : ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ రాష్ట్ర ప్రభుత్వంపై, ముఖ్యంగా మెడికల్ కాలేజీల పీపీపీ విధానంపై తీవ్రమైన విమర్శలు గుప్పించారు. ఈ విధానం పబ్లిక్%-%ప్రైవేట్ పార్ట్నర్షిప్ కాదని, వాస్తవానికి "పీపీబీ బిలియనీర్ల ప్రోగ్రామ్" అని అభివర్ణిస్తూ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తానని ప్రకటించారు. మెడికల్ కాలేజీలను ఎవరికైనా అప్పగించినా వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. పీపీపీ పద్ధతిపై తీవ్ర భిప్రాయంతో తాను ఇప్పటికే హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశానని పాల్ స్పష్టం చేశారు. కర్ణాటకలో ఇదే విధానంతో వేలాది మంది ఉద్యోగాలు కోల్పోయారని గుర్తుచేశారు. "ప్రభుత్వ ఆస్తులను 33 ఏళ్ల లీజు పేరుతో అమ్మేస్తున్నారు. స్టీల్ ప్లాంట్ అమ్మినట్టే ఇప్పుడు మెడికల్ కాలేజీలు కూడా కట్టబెడుతున్నారు. క్యూబా లాంటి చిన్న దేశం ఉచిత విద్య, వైద్యం ఇస్తుంది%ొ% మన దగ్గర ఎందుకు కాదు?" అని ప్రశ్నించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్పై కూడా పాల్ తీవ్రంగా స్పందించారు. "గత ప్రభుత్వాన్ని ప్రశ్నించిన పవన్ ఇప్పుడు ఎక్కడ? సుగాలి ప్రీతి దారుణంపై ఎందుకు మౌనం?" అని ప్రశ్నించారు. విశాఖపట్నం సమ్మిట్లో లక్ష కోట్ల పెట్టుబడుల వాదనపై ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీల కేటాయింపుల ముసుగులో పెద్ద ఎత్తున లావాదేవీలు జరిగాయనే అనుమానం వ్యక్తం చేసిన పాల్, "ప్రధాని, ముఖ్యమంత్రికి రూ.5 వేల కోట్లు ముడుపులు అందకుండానే నారాయణ లాంటి వారికి మెడికల్ కాలేజీలు ఇస్తారా?" అని ప్రశ్నించారు. తాను అనుమతులు రానందున నిధులు తెచ్చుకోలేకపోతున్నానని, ఒకసారి ప్రభుత్వం సంతకం చేస్తే రెండు వారాల్లో రూ.5 వేల కోట్లు తెస్తానని ఘాటుగా సవాలు విసిరారు. స్టీల్ ప్లాంటు అమ్మకంపై అదానీ తనను కలిసినట్లు పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన పిల్ హైకోర్టులో కొట్టివేతకు గురైతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని తెలిపారు. "జగన్ నన్నెప్పుడూ ఇబ్బంది పెట్టలేదు కానీ చంద్రబాబు ఇప్పటికి నా ఆశీస్సులు తీసుకోలేదు" అని ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి.

# సీఐఐ సమ్మిట్ నేపథ్యంలో రుషికొండలో సైకత శిల్పాన్ని సందర్శించిన గంటా శ్రీనివాసరావు

మన గళం, విశాఖపట్నం : సీఐఐ సమ్మిట్ ఏర్పాట్లతో సందడి చేసిన విశాఖపట్నంలో గురువారం రుషికొండ బీచ్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. గూగుల్ డేటా సెంటర్లను స్వాగతిస్తూ ప్రత్యేకంగా రూపొందించిన సైకత (సాండ్) శిల్పాన్నిగంటా శ్రీనివాసరావు పరిశీలించారు. శిల్పంలోని కళాత్మకత, సందేశం ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయని ఆయన పేర్కొన్నారు. మీడియాతో మాట్లాడిన గంటా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వం రాష్ట్రానికి పెట్టుబడుల వర్షం కురిపిస్తున్నదని వ్యాఖ్యానించారు. గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో పరిశ్రమలపై మౌనం, అనిశ్చితి నెలకొన్నప్పటికీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అంతర్జాతీయ సంస్థలు లక్షల కోట్ల పెట్టుబడులతో ముందుకు రావడం ఆంధ్రప్రదేశ్‌కు శుభపరిణామమని చెప్పారు. గూగుల్ డేటా సెంటర్ల ఏర్పాటుతో విశాఖలో ఉద్యోగావకాశాలు, టెక్నాలజీ పురోగతి, గ్లోబల్ కనెక్టివిటీ పెరగనున్నాయని పేర్కొంటూ, ఈ పెట్టుబడులు నగరాన్ని ప్రపంచ టెక్ మ్యాప్‌పై నిలబెట్టనున్నాయని గంటా అభిప్రాయపడ్డారు. పరిశ్రమలకు స్నేహపూర్వక వాతావరణం, పారదర్శక విధానాలు, త్వరిత అనుమతులు రాష్ట్రాన్ని పెట్టుబడులకు అత్యంత అనుకూలంగా మారుస్తున్నాయని చెప్పారు. సైకత శిల్పాన్ని రూపొందించిన కళాకారుడు అప్పలనరసింహాన్ని గంటా ప్రత్యేకంగా అభినందించారు. విశాఖ బ్రాండ్ ఇమేజ్‌ను




ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ శిల్పం నిలిచిందని ఆయన పేర్కొన్నారు.

# బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు



మన గళం డెస్క్ : ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకి జిల్లాలో గురువారం మధ్యాహ్నం బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు సంభవించి ప్రాంతం అంతా ఒక్కసారిగా కల్లోలం నెలకొంది. పలు కిలోమీటర్ల దూరం వరకూ పేలుడు శబ్దం వినిపించడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఘటనలో ఇద్దరు వర్కర్లు మృతిచెందగా, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. పేలుడు జరిగిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకున్నారు. గాయపడిన కార్మికులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల వివరాలను అధికారులు ప్రకటన చేయడానికి సిద్ధమవుతున్నారు. ఈ బాణసంచా కర్మాగారానికి లైసెన్స్ ఉన్నప్పటికీ, భద్రతా ప్రమాణాల అమలులో నిర్లక్ష్యం చోటుచేసుకుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పేలుడు సమయంలో యజమాని ఖలీద్‌తో పాటు అతని సోదరుడు కూడా అక్కడే ఉండగా, వారు గాయపడ్డట్లు పోలీసులు తెలిపారు. నిర్వాహకుల అజాగ్రత్త, ప్రమాదకర పదార్థాల తగిన విధంగా నిర్వహణలో లోపాలే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని ప్రాథమిక దర్యాప్తులో బయటపడుతోంది. సంఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతోంది. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఫ్యాక్టరీలోని భద్రతా పరిస్థితులను పూర్తిగా సమీక్షించనున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# క్రెడిట్ చోరీ స్కీం అంటూ జగన్ ఘాటు విమర్శలు

**- ఇళ్ల నిర్మాణం, స్థలాల పంపిణీపై చంద్రబాబు చేస్తున్న ప్రచారాన్ని తప్పుబట్టిన వైఎస్సార్సీపీ అధినేత**

**- మా హయాంలోనే పూర్తైన, నిర్మాణంలో ఉన్న ఇళ్లకే క్రెడిట్ వినియోగం ఆరోపణ**

**- 31.19 లక్షల పట్టాలు, 21.75 లక్షల శాంక్షన్లు మా ప్రభుత్వం ఇచ్చినవే - జగన్ వ్యాఖ్య**

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో గృహనిర్మాణ పథకాలపై జరుగుతున్న రాజకీయ వాదోపవాదాలు మరింత వేడెక్కాయి. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ప్రస్తుత సీఎం నారా చంద్రబాబు నాయుడిపై "క్రెడిట్ చోరీ స్కీం" నడుపుతున్నారంటూ ఘాటు ఆరోపణలు చేశారు. పేదలకు ఇళ్లస్థలాలు, ఇళ్ల నిర్మాణం విషయంలో టీడీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రస్తావనలు పూర్తిగా తప్పుడు ప్రచారమన్నదే జగన్ ట్వీట్ సారాంశం. ఇళ్లు కట్టడంలో టీడీపీ ప్రభుత్వం తమ హయాంలో ఏ అభివృద్ధి సాధించకపోయినా, గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం అందించిన ఇంటి స్థలాలు, శాంక్షన్ చేసిన ఇళ్లపైనే ఆధారపడి క్రెడిట్ తీసుకోవడం సిగ్గుచేటు చర్యగా పేర్కొన్నారు. 3,00,092 ఇళ్లలో ఒక్క ఇంటిపట్టా కూడా చంద్రబాబు ప్రభుత్వం ఇవ్వలేదన్న జగన్, వాటిలో 1,40,010 ఇళ్లు పూర్తయ్యే దశలో, 87,380 ఇళ్లు శ్లాబ్ లెవెల్ వరకు, 66,845 ఇళ్లు శ్లాబ్ కంటే దిగువస్థాయిలో అన్నీ తమ హయాంలోనే నిర్మాణంలో ఉన్నవేనని వివరించారు. అక్టోబర్ 12, 2023న ఒకే రోజు 7,43,396 ఇళ్లలో గృహప్రవేశాలు నిర్వహించడం తమ ప్రభుత్వ చరిత్రాత్మక విజయం అని గుర్తుచేశారు. ఇవన్నీ ఉన్నప్పటికీ, టీడీపీ ప్రభుత్వం వైఎస్సార్సీపీ చేసిన పనులపై "అన్నీ మేమే చేశాం" అని



చెప్పడం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమని అన్నారు. జగన్ మరోసారి స్పష్టం చేసిన విషయంతమ హయాంలో 31.19 లక్షల ఇళ్ల పట్టాలు పేద మహిళలకు ఇస్తూ, రిజిస్ట్రేషన్ కూడా వారి పేర్లపైనే చేశామని, 21.75 లక్షల ఇళ్లను శాంక్షన్ చేసి నిర్మాణం ప్రారంభించామని పేర్కొన్నారు. ఆ స్థలాల్లో ఇళ్లు కట్టించాల్సిన టీడీపీ ప్రభుత్వం, వాటిని తిరిగి తీసుకునే ప్రక్రియలో ఉందని ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వంపై "ఒకరి కష్టాన్ని కొట్టేయడం, మరోరి ఐడియాను దోచుకోవడం, పేదల స్థలాలను కూడా లాక్కోవడం" వంటి ఆరోపణలు చేస్తూ, జగన్ చేసిన ఈ విమర్శలు రాష్ట్ర రాజకీయాలను మరోసారి ఉత్కంఠపరిచాయి.

# భారత్-బోట్స్వానా వన్యప్రాణి సంరక్షణలో కొత్త అధ్యాయం

మన గళం, న్యూఢిల్లీ : భారత్ -బోట్స్వానా వన్యప్రాణి సంరక్షణ సహకార చరిత్రలో మరొక ముఖ్య ఘట్టానికి బోట్స్వానాలోని మోకలోడి నేచర్ రిజర్వ్ వేదిక అయింది. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, బోట్స్వానా అధ్యక్షుడు దుమా గిడియన్ బోకో సమక్షంలో బోట్స్వానాలోని ఘూంజీ ప్రాంతానికి చెందిన చిరుతలను భారత-బోట్స్వానా నిపుణులు క్వారంటైన్ సౌకర్యాల్లో విజయవంతంగా విడుదల చేశారు. ప్రాజెక్ట్ చిరుత తదుపరి దశలో భాగంగా బోట్స్వానా భారత్‌కు ఎనిమిది చిరుతలను బహూకరించడం రెండు దేశాల మధ్య పెరుగుతున్న పర్యావరణ సహకారానికి ప్రతీకగా నిలిచింది. భారత్‌లో చిరుతల పునరావాసం, జనాభా పెంపు, అడవి-పర్యావరణ సమతుల్యత పునరుద్ధరణకు ఈ బహుకరణ ఎంతో దోహదపడనుంది. చిరుతల రక్షణ, ఆరోగ్య పరిశీలన, కొత్త పర్యావరణ పరిస్థితులకు అలవాటు చేసే ప్రక్రియల్లో రెండు దేశాల నిపుణులు కలిసి పనిచేయడం అంతర్జాతీయ వన్యప్రాణి సంరక్షణలో ఆదర్శంగా భావిస్తున్నారు. ముఖ్యంగా చిరుతల కోసం ప్రత్యేకంగా రూపొందించిన క్వారంటైన్ సదుపాయాల్లో శాస్త్రీయ పద్ధతులతో పరిశీలనలు జరగనున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా భారత్-బోట్స్వానా ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త ఉత్సాహం లభించడమే కాకుండా, భవిష్యత్‌లో వన్యప్రాణి పరిశోధన, కన్జర్వేషన్ ప్రాజెక్టుల్లో మరింత లోతైన సహకారం సాధ్యమవుతుందని అధికారులు భావిస్తున్నారు.

# ఎయిర్ ఇండియా విమానానికి బాంబు బెదిరింపు

మన గళం డెస్క్ : దేశంలో బాంబు బెదిరింపుల శృంఖల మరింత ఆందోళన కలిగిస్తున్న వేళ, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానానికి వచ్చిన తాజా బెదిరింపు అధికారులు అప్రమత్తం అయ్యేలా చేసింది. సాయంత్రం ముంబై నుంచి వారణాసికి వెళ్తున్న 1023 విమానానికి గాల్లో ప్రయాణిస్తున్న సమయంలోనే బాంబు బెదిరింపు సందేశం అందింది. అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన అన్ని భద్రతా నియమావళిని అమలు చేస్తూ పైలట్ వెంటనే ల్యాండింగ్‌కు సిద్ధమయ్యారు. వారణాసి విమానాశ్రయంలో విమానాన్ని సురక్షితంగా దిగారు. విమానంలో 182 మంది ప్రయాణికులు ఉన్నారని, వారందరూ క్షేమంగా ఉన్నారని అధికారులు వెల్లడించారు. ప్రయాణికుల్లో ఎవరికి చిన్నపాటి గాయాలు కూడా కాలేదని సమాచారం.

# కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ తనిఖీ





మనగళం, కర్నూలు క్రైం : ఢిల్లీలో ఇటీవల జరిగిన పేలుళ్ల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు గురువారం కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ ను తనిఖీ చేశారు. కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్ పర్యవేక్షణలో కర్నూలు పట్టణ సీఐలు నాగరాజారావు, మన్సురుద్దీన్, కర్నూలు నాల్గవ పట్టణ ఎస్సై శ్రీనివాసులు, స్పెషల్ పార్టీ పోలీసులు, బాంబ్ స్క్వాడ్ బృందాలు, పోలీసు జాగిలాల తో ఆర్టీసీ బస్టాండ్ ను పోలీసులు జల్లెడ పట్టారు. పార్సిల్ కార్యాలయంలోని లగేజీలను పరిశీలించారు. బస్టాండ్ ఆవరణ, నెలల తరబడి అక్కడే ఉన్న బైక్ లు, కార్ల పార్కింగ్ చేసిన ప్రదేశం, పార్సిల్ రవాణా కార్యాలయాన్ని తనిఖీ చేశారు. కొందరు ప్రయాణికుల లగేజీని సైతం తనిఖీ చేశారు. అనుమానిత వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే డయల్ 112, 100, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్ సూచించారు.

# అక్రిడిటేషన్ మంజూరుకు దరఖాస్తుల ఆహ్వానం

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకుల ఆదేశాల మేరకు జిల్లాలో పనిచేస్తున్న పాత్రికేయులకు రెండు సంవత్సరాల (2026, 2027) కాలపరిమితికి సమాచార, పౌర సంబంధాల శాఖ జారీ చేసే నూతన అక్రిడిటేషన్ లకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కర్నూలు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిణి కె.జయమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. 2026-27 రెండు సంవత్సరాలకు జారీ చేసే అక్రిడిటేషన్స్ కు నిబంధనల మేరకు అర్హత కలిగిన పాత్రికేయుల దరఖాస్తులు ఆన్ లైన్ ద్వారా స్వీకరిస్తారన్నారు. గతంలో జారీ చేసిన అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ ఏడాది నవంబర్ 30 నాటికి ముగుస్తున్నందున నూతన అక్రిడిటేషన్స్ జారీ ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. దరఖాస్తుల నమోదుకు ముందుగా మీడియా సంస్థల వివరాలు పోర్టల్ లో పొందుపరచవలసి ఉన్నందున సంబంధిత పత్రాల డాక్యుమెంట్లను పెన్ డ్రైవ్ లో పొందుపరిచి, జిరాక్స్ కాపీలను కర్నూలు కలెక్టరేట్ లోని సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు. అనంతరం పాత్రికేయులు నవంబర్ 14 వ తేదీ నుండి ఆన్ లైన్ వెబ్ సైట్ హెచ్ టీటీపీఎస్://మీడియారిలేషన్స్.ఏపీ.జీఓవీ.ఐఎన్ లో సూచించిన విధంగా సంబంధిత పూర్తి వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందని సంచాలకులు తెలియచేసినట్లు ఆమె తెలిపారు.

# సత్వర పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలి


**- జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**




మనగళం, కర్నూలు కలెక్టరేట్ : పిజిఆర్ ఎస్ లో వచ్చే ప్రతి అర్జీని గడువు లోపు, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ నుండి రెవెన్యూ అంశాలపై ఆర్డీఓ లతో, మున్సిపల్ కమిషనర్ లతో, తహసీల్దార్లు, సర్వేయర్ లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ ల పరిష్కారం పై సీఎం కార్యాలయం నుండి ప్రత్యేకంగా పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. అధికారులందరూ పిజిఆర్ఎస్ లో ప్రతి రోజు లాగిన్ అయి ఎట్ టూ వ్యూ అర్జీలు లేకుండా చూడాలన్నారు. అర్జీలను వెంటనే ఓపెన్ చేసి, వాటిని పరిష్కరించినట్లయితే ప్రాపర్ గా రెడ్రెస్సల్ చేస్తారన్నారు. హడావిడి గా బియాండ్ ఎస్ ఎల్ ఏ వెళ్ళే సమయంలో పరిష్కరించాలని చూసినట్లయితే ఖచ్చితంగా ఇంప్రాపర్ గా రెడ్రెస్సల్ చేస్తారని, తద్వారా మరల రీ ఓపెన్ అవుతాయన్నారు. రీ ఓపెన్ శాతం అనేది 0 ఉండాలని, అదే విధంగా ఇంప్రాపర్ రెడ్రెస్సల్ అసలు ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నేరుగా అర్జీదారులతో హెచ్ ఓ డి లు మాట్లాడాలని, స్వయంగా ఎండార్స్మెంట్ మీరే పంపాలని చెప్పినప్పటికీ కూడా మార్పు రాలేదని, ఇప్పటినుండి ఇలా చేయకపోతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఎట్ టూ వ్యూ (లాగిన్ లో ఓపెన్ చేసి చూడని) అర్జీలు కూడా రెవెన్యూ, సర్వే లోనే ఎక్కువగా పెండింగ్ లో ఉన్నాయన్నారు. తుగ్గలి తహసిల్దార్ వద్ద 2, అసిస్టెంట్ డైరెక్టర్, సర్వే, కర్నూలు వద్ద 1, మండల సర్వేయర్ , కల్లూరు , కర్నూలు, వెల్దుర్తి వద్ద 1, కోడుమూరు తహసీల్దార్ వద్ద 1 ఉన్నాయన్నారు. ఎట్ టూ వ్యూ (లాగిన్ లో ఓపెన్ చేసి చూడని) అర్జీలు ఉండకూడదన్నారు. పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ లను నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ మండల తహసిల్దార్ లను, సర్వేయర్ లను ఆదేశించారు. రీ ఓపెన్ అయి పెండింగ్ లో ఉన్న వాటిని సక్రమంగా పరిష్కరించి రీ ఓపెన్ కాకుండా చూసుకోవాలని కలెక్టర్ కర్నూలు, పత్తికొండ, ఆర్డీఓ లను ఆదేశించారు. అదే విధంగా కర్నూలు, పత్తికొండ, ఆర్డీఓ లు తహసిల్దార్ లతో సమీక్ష నిర్వహించుకుని రీ ఓపెన్ కేసులు లేకుండా చూసుకోవాలన్నారు. ఇంటి పట్టాల కోసం చేసుకున్న దరఖాస్తులను త్వరితగతిన వెరిఫికేషన్ చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను, తహసీల్దార్ లను ఆదేశించారు. ముఖ్యంగా ఆదోని లో వెరిఫికేషన్ చేయవలసిన దరఖాస్తులు ఎక్కువగా ఉన్నాయని, ఆదోని మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ కోఆర్డినేట్ చేసుకొని అప్లికేషన్ లను వెరిఫికేషన్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా కౌతాళం, హొళగుంద, ఎమ్మిగనూరు, పెద్ద కడబూరు, మంత్రాలయం మండలాలలో కూడా అప్లికేషన్ లు గడువు దాటి ఉన్నాయని, త్వరితగతిన వెరిఫై చేసి పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, ఆదోని ఆర్డీవో అజయ్ కుమార్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, పిజి ఆర్ ఎస్ నోడల్ అధికారి దీప్తి, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం

**- కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు**



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : పవిత్ర కార్తిక మాసమును పురస్కరించుకొని గురువారం తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు కుటుంభ సభ్యులతో కలిసి శ్రీశైలం మల్లికార్జున స్వామివారిని దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సొంతిల్లు ఉండాలనే దివంగత ఎన్.టి.ఆర్ ఆశయాన్ని సీఎం నారా చంద్రబాబు నాయుడు నెరవేరుస్తున్నారని చెప్పారు. సమర్థ విధానాలతో 16 నెలల్లోనే 3 లక్షల ఇళ్ళు పూర్తి చెయించి పేదలకు అందజేసి పేదల సొంతింటి కలను కూటమి ప్రభుత్వం సాకారం చేసిందని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ సీఎం జగన్ తప్పుడు నిర్ణయాల మూలంగా అన్ని రంగాల్లో వెనుకబడిన రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ అంకతభావంతో ముందుకు నడిపిస్తున్నారన్నారు.

# ప్రజా సమస్యలు.. వేగవంతంగా పరిష్కారం



**- నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్**

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగర ప్రజలు ఎదుర్కొంటున్న సూక్ష్మ సమస్యలను వేగంగా పరిష్కరించడమే ప్రధాన ధ్యేయంగా నగరపాలక సంస్థ పనిచేస్తోందని కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. ఇటీవలే కాలంలో పునరుద్ధరించిన 'హెల్ప్ డెస్క్' విభాగం అద్భుత ఫలితాలు ఇస్తోందని చెప్పారు. పండుగలు, సెలవు దినాలతో సహా ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు సేవలందిస్తున్న ఈ విభాగం, మేనేజర్ యన్.చిన్నరాముడు పర్యవేక్షణలో ముగ్గురు సిబ్బందితో సమర్థవంతంగా పనిచేస్తోందన్నారు. పారిశుద్ధ్యం, వీధి దీపాలు, రహదారి మరమ్మత్తులు, ముళ్ల తొలగింపు, తాగునీటి సరఫరా, జంతు బెడద వంటి అనేక చిన్నచిన్న సమస్యలను స్వీకరించి సత్వరమే పరిష్కరిస్తున్నామని కమిషనర్ వివరించారు. ప్రజల ఇబ్బందులు తెలుసుకుని వెంటనే పరిష్కార చర్యలు తీసుకుంటున్నామని, చిన్న సమస్యలు పెద్దవిగా మారకముందే పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. గడచిన నెల కాలంలో 148 ఫిర్యాదులు స్వీకరించగా, అందులో 94 సమస్యలు పరిష్కరించామన్నారు. మిగిలిన ఫిర్యాదులను కూడా త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు తెలిపారు. నగర ప్రజలు ఏవైనా ఫిర్యాదులు, ఇబ్బందులు ఎదుర్కొంటే 08518-221847 నంబరుకు కాల్ చేయవచ్చని లేదా వాట్సాప్ 7422992299 ద్వారా ఫిర్యాదు ఇవ్వవచ్చని కమిషనర్ సూచించారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# వైఎస్ జగన్ ను కలిసిన అహ్మద్ అలీ ఖాన్



మనగళం, కర్నూలు సిటీ : మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని విజయవాడ తాడేపల్లి కార్యాలయంలో గురువారం వైసీపీ నాయకుడు అహ్మద్ అలీ ఖాన్ మర్యాదపూర్వకంగా కలిశారు. డిసెంబర్ లో జరిపే తన కుమార్తె వివాహానికి హాజరు కావాలని వైఎస్ జగన్ ను కుమారులు ముబాశిర్ అహ్మద్ ఖాన్, ఆకిబ్ అహ్మద్ ఖాన్తో కలిసి అహ్మద్ అలీ ఖాన్ ఆహ్వానించారు.

# రాష్ట్ర తైక్వాండో క్రీడాకారులకు అభినందన




మనగళం, కర్నూలు సిటీ : ఇటీవల కర్నూల్ లో జరిగిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీలలో చిక్కటి ప్రతిభ కనబరిచిన క్రీడాకారుల కు అభినందన కార్యక్రమం జరిగింది. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ షేక్ ఫయాజ్ అభినందనలు తెలిపారు. హైదరాబాద్ స్కూల్ తరపు నుండి గోల్డ్ -2, సిల్వర్ -2, బ్రాంచ్ -6 సాధించారని తెలియజేశారు. అందులో కేశవ్- గోల్డ్, నేహా- గోల్డ్ ,తోసిఫ్- సిల్వర్, అజీజ - సిల్వర్ మెడల్స్ సాధించి స్టేట్ లెవెల్ కాంపిటీషన్ కు ఎన్నిక అయినట్లు తెలిపారు. పథకాలను సాధించిన క్రీడాకారులను కరస్పాండెంట్ షేక్ ఫయాజ్ ప్రత్యేకంగా అభినందిస్తూ ఈనెల 15 ,16 తేదీలలో కాకినాడలో జరగబోయే స్టేట్ లెవెల్ కాంపిటీషన్ లో కూడా చక్కగా ఆడి స్కూల్, తల్లిదండ్రులతోపాటు కోచ్ బి.వెంకటేశ్వర్లు పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రాఘవ లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు స్థలాలను కాపాడండి




మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు నగరంలోని వక్ఫ్ బోర్డు స్థలాలను ఆక్రమణ నుండి కాపాడండని ఆవాజ్ నగర అధ్యక్ష కార్యదర్శిలు పి ఇక్బాల్ హుస్సేన్ ఎస్ ఎం డి షరీఫ్ లు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కర్నూలు నగరంలో చాలా ప్రాంతాలలో ,చాలా విలువైన వక్ఫ్ బోర్డు స్థలాలు ఉన్నాయని, అక్రమార్కులు కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ బోర్డు టేక్ కేర్ కమిటీ, ఉన్నత అధికారులు వక్ఫ్ బోర్డు స్థలాలకు రక్షణ కల్పించాలని కోరారు. నగరంలో అనేక చోట్ల కబ్జాదారులు ఆక్రమణలకు గురిచేస్తున్నప్పటికీ ఏమాత్రం స్పందించడం లేదన్నారు. వక్ఫ్ పాలకమండలి, అధికారులు ఎందుకు కబ్జాదారులపై చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. వీకర్ సెక్షన్ కాలనీ నందు సర్వే నంబర్ 371/3డీ ఇబ్రహీం ఖలీల్ ఉల్లా మసీదు యొక్క భూమిలో 42 ఎకరాలు మసీదు యొక్క అభివృద్ధి కోసం మెయింటెనెన్స్ కోసం తీసి ఉంచిన స్థలాలను భూ కబ్జాదారులు ఆక్రమించుకుంటున్నారని ఆరోపించారు. బండలు రాళ్లు తెచ్చి పెట్టినప్పటికీ అధికారుల దృష్టికి రాకపోవడం విచారకరమన్నారు. వస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే ఆక్రమణకు గురి అయిన అన్ని ప్రాంతాలలో ఉండే వక్ఫ్ భూములను కాపాడాలని, లేనిపక్షంలో ముస్లిం మైనార్టీలతోపాటు ప్రజలను సమీకరించి ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి



మనగళం, కర్నూలు సిటీ : ప్రజలకు డాక్టర్లు, సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందజేయాలని ఆసుపత్రి అడిషనల్ డీ ఎం ఈ అండ్ సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు సూచించారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి కాన్ఫరెన్స్ హాల్ లో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవకు సంబంధించిన పెంచిన నెల వారి కేసులను వారికి ఇచ్చిన టార్గెట్ లను అధిగమించి వాటికి అనుగుణంగా సేవలను ఇంప్రూవ్ చేసుకోవాలని డేటా ఏంటి ఆపరేటర్స్ లను ఆదేశించారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ క్లైమ్, ప్రియాతిరైజేషన్ కేసెస్ ఎప్పటికప్పుడే క్లియర్ చేసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలోని డేటా ఏంటి ఆపరేటర్స్ సమయపాలనలో ఉండి పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలలో పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ డా.వెంకటరమణ, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, డిప్యూటీ ఎస్ ఆర్ ఎమ్ ఓ డాక్టర్ పద్మజ, డేటా ఎంట్రీ ఆపరేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ నేతలను కలిసిన ఐఏఎల్ నాయకులు




మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు నగరంలోని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ఈశ్వర్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. రామాంజనేయులును గురువారం భారత న్యాయవాదుల సంఘం (ఐ ఏ ఎల్) రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. రంగనాథ్, జిల్లా కోశాధికారి పి. దస్తగిరి, జి . శ్రీనివాసులు, బద్దల్ లక్ష్మీనారాయణ, షేక్ షఫీ, అబ్దుల్ రహీమ్ తదితరులు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనంలోనే ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన బాధ్యతలు పనిచేశారని గుర్తు చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మొట్టమొదటిసారి కర్నూల్ జిల్లాకు రావడం ఎంతో సంతోషకర విషయం అన్నారు. వీరిద్దరూ ఇంకా మంచి పదవులు పొందాలని కోరారు.

## వసతి గృహాల సముదాయాన్ని పరిశీలించిన శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు



మనగలం :సున్నిపెంటలోని దేవస్థానం ఆధ్వర్యంలో దేవస్థాన ఉద్యోగస్తుల కోసం వసతి గృహాల సముదాయాన్ని శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు నేడు పరిశీలించడం జరిగింది ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహారెడ్డి ధర్మకర్తల్లి మండలి ధర్మకర్తల్లి మండలి సభ్యులు మేడ మురళీధర్ గారు తో కలిసి నేటి వరకు పూర్తయిన పనులను పరిశీలించడం జరిగింది త్వరలో ఉద్యోగస్తులకు లాటరీల పద్ధతిలో అక్కడ




శాశ్వత వసతి కల్పించడం లో ఇంకా మౌలిక వసతులు త్వరగా పూర్తిచేయాలని ఈవో గారిని చైర్మన్ గారు ఆదేశించడం అయినది

## మాటలు బాగున్నాయి...చేతలు ఏవీ ?

- అప్పులు చేసి... పప్పులు బెల్లం పంచుతున్నట్లుంది కూటమి పాలన
- అభివృద్ధికి వ్యతిరేకం కాదు.... పరిశ్రమలు స్థాపించి ఉపాధి పెంచాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య




మనగళం, కర్నూలు సిటీ : సీఎం చంద్రబాబునాయుడు అధికారం రాక ముందు ఒక మాట వచ్చిన తరువాత ఒకలా మాటమాట్లాడుతున్నారని, అప్పులు చేసి పప్పులు బెల్లం పంచుతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జీ ఈశ్వరయ్య విమర్శించారు. తాము అభివృద్ధికి వ్యతిరేకం కాదని.... పరిశ్రమలు స్థాపించి ఉపాధి కల్పించినప్పుడే శ్రమకు ఫలితం ఉంటుందన్నారు. సీఎం చంద్రబాబు మాటలు బాగా ఉన్నాయని.... చేతలు సరిగా లేవని ఎద్దేవా చేశారు. గురువారం సీఆర్ భవన్ లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామాంజనేయులు, రాష్ట్రకార్యవర్గ సభ్యులు పీ రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి గిడ్డయ్యలతో కలసి పాత్రికేయుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో తాను అధికారంలోకి వస్తే సంపదసృష్టించి అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీలు ఇచ్చి అధికారం వచ్చిన తరువాత ఈ 17నెలల కాలంలో రెండులక్షల 50 వేల కోట్ల రూపాయలు అప్పులు చేశారని విగుర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్ని పరిశ్రమలు స్థాపించారో, ఎన్ని ఉత్పత్తులు పెంచారో, ఎంత సంపద సృష్టించారో సమాధానం చెప్పగలరా అని ప్రశ్నించారు. కడపలో జరిగిన మహానాడులో కడప స్టీల్ ప్లాంట్ ఎటువంటి అడ్డంకులు లేకుండా చేస్తానని హామీ ఇచ్చి ఆరు నెలలు అవుతున్నా ఒక్క అడుగుకూడా ముందుకు పడలేదన్నారు. పరిశ్రమల పేరుతో భూములు కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతున్నారని పేర్కొన్నారు. విశాఖలో టీసీఎస్కు ఎకరా 19 పైసల చొప్పులు కట్టపెట్టారన్నారు. ఈ ప్రాజెక్టు వలన ఎంత మందికి ఉపాధి వస్తుందో చెప్పాలని ప్రశ్నిస్తే సమాధానం లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు వైసీపీ ప్రభుత్వం షిర్డిసాయి కంపెనీకి భూములు కేటాయిస్తే వ్యతిరేకించిన చంద్రబాబు నేడు అదే షిర్డిసాయి కంపెనీకి 8,600 ఎకరాలు ఏలా కట్టపెట్టారని ప్రశ్నించారు. రాజదానికి మొదట 33 వేల ఎకరాలు తీసుకుని మరో 54వేల ఎకరాలు భూసేకరణకు పూనుకోవడం దుర్మార్గమన్నారు. మూడుపంటలు పండే భూములను ఇలా చేయడం వలన రాబోయో రోజుల్లో ఆహార కొరత ఏర్పడుతుందన్నారు. అమరావతిలో రైల్వే స్టేషన్ కు 1600 ఎకరాలు, విమానాశ్రయానికి 14వేల ఎకరాలు కావాలని భూసేకరణ చేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు అవసరమైన రైల్వేబోగీలు లేక ఇబ్బందులు పడుతుంటే అవి ఏర్పాటు - చేయకుండా జిల్లాకో విమానాశ్రయం అవసరమా అని ప్రశ్నించారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ వారికి ఊడిగం చేస్తున్నాయని విమర్శించారు. మెడికల్ కళాశాలలు - పీపీపీ పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు కట్టపెడుతున్నారని, నాడు జగన్మోహన్రెడ్డి 47 శాతం ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తే నేడు చంద్రబాబునాయుడు 100శాతం ప్రైవేట్ - వ్యక్తులకు అప్పగిస్తున్నారని విమర్శించారు. మెడికల్ సీటు కావాలంటే కోటి రూపాయలు కావాలన్నారు. సామాన్య మధ్యతరగతి వారు మెడికల్ సీటు వచ్చే పరిస్థితి లేదన్నారు. విద్యాశాఖ మంత్రి అమెరికాలో చదివానని గొప్పలు చెపుతున్నారని, రాష్ట్రంలో మూతపడిన 4వేల కళాశాలలు తెరిపించడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. రాష్ట్రలో యూనివర్శిటీల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయడం లేదన్నారు. తాము అధికారంలోకి వస్తే 20లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. రెండు సంవత్సరాల కాలంలో 8 లక్షల ఉద్యోగాలు ఎక్కడ ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. పత్తి, ఉల్లి, టమోటా రైతులు గిట్టుబాటు ధరలు లేక తీవ్రంగా నష్టపోయారన్నారు. కర్నూలు జిల్లాలొ పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల ప్రాజెక్టు కడతాననడం దుర్మార్గమన్నారు. బానకచర్ల ప్రాజెక్టు కూటమి ప్రభుత్వంకు ఏటీఎంగా ఉపయోగపడుతుందన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ 3వేలు బృతి ఇస్తామని ఇంత వరకు ఉసేలేదన్నారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులను ప్రాదాన్యతా క్రమంలో పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ అధికారంలో లేని సమయంలో కర్నూలులో సుగాలీ ప్రీతీబాయి కేసు సీబీఐ ఇవ్వాలని డిమాండ్ చేసి అధికారంలోకి వచ్చిన తరువాత పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. టిడ్కో గృహాలు వెంటనే పంపిణీచేయాలని, ఎన్నికల ఇచ్చిన హామీమేరకు గ్రామీణప్రాంతాలో మూడుసెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండుసెంట్ల స్థలం పేదలకు పంపిణీ చేయాలన్నారు. సీపీఐ పరిశ్రమలక వ్యతిరేకం కాదని, పరిశ్రమల పేరుతో చేస్తున్న దోపిడీకి పాల్పడితే నిలదీస్తామని హెచ్చరించార. రాబోయో రోజుల్లో కూటమి ప్రభుత్వం అవలం బిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు చేస్తుందని, సీఎం చంద్రబాబునాయుడు చేబుతున్న కల్లబొల్లి మాట నమ్మె పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్ మునెప్ప, ఎన్ లెనిన్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు కె జగన్నాధం, రామకృష్ణారెడ్డి, కారుమంచి, విరూపాక్షి కె శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీఐ నిబంధనలు సడలించాలి

- రైతుల దగ్గర పత్తి మొత్తాన్ని కొనుగోలు చెయ్యాలి



సీసీఐ ఎక్కువ సంఖ్యలో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి సీసీఐ నిబంధన లను పూర్తిగా సడలించి రైతుల దగ్గర ఉన్న పత్తినంత తక్షణమే కొనుగోలు చేయాలి. సక్రమంగా తూకాలు వేయాలి అని డిమాండ్ చేశారు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదోనిలో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు నాయకులు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశులు మాట్లాడారు. గత పది రోజుల నుండి సీసీ ఐ కేంద్రం లో మూడు ఫ్యాక్టరీలో కలిపి కేవలం 12000 క్వింటాలు మాత్రమే కొనుగోలు చేయడం చాలా అన్యాయమన్నారు. లీజుకు తీసుకున్న ఫ్యాక్టరీ కెపాసిటీని బట్టి స్లాట్ బుకింగ్ కు అవకాశం ఉండడంవల్ల చాలామంది రైతులకు స్లాట్ బుకింగ్ చేసుకునే అవకాశం లేదు. మూడు ఫ్యాక్టరీల్లో కలిపి కేవలం 5000 కింటాలుకు మాత్రమే స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం ఇవ్వడం వల్ల చాలామంది రైతులు స్లాట్ బుక్ చేసుకోవడం సాధ్యం కావడం లేదు. దీనికంతటికి బాధ్యత ప్రభుత్వానిదే. అరకురగా కొంత పత్తిని కొంతమంది రైతులతో కొనుగోలు చేసి చేతులు దులుపుకోవాలని ఉంది. చాలామంది రైతులు స్లాట్ బుకింగ్ కోసం గ్రామాల్లోపడిగాపులు కాస్తున్నారు. ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాలు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేసి రోజుకు లక్ష క్వింటాల్వరకు కొనుగోలు చేయాలి. అదేవిధంగా సిసిఐ నిబంధన లుపూర్తిగా సడలించి రైతుల దగ్గరున్న పత్తిమంత కొనుగోలు చేయాలి. క్వింటాలకు 8110 రూపాయలు ప్రకారం కొనుగోలు చేయాలి. తూకంలో మోసాలు అరికట్టాలని ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేశారు. ఈ దినం ముగ్గురు రైతులు ఒక్కొక్క రైతు రెండు క్వింటాలు చొప్పున తూకంలో మోసానికి గురవున్నారు. రైతుల తిరుగుబడితే వాటిని సరి చేయడం జరిగింది. కావున భవిష్యత్తులో మోసాలు జరగకుండా అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం ఆదోని మండల అధ్యక్షులు కార్యదర్శిలు భాష అయ్యప్ప రైతు సంఘం నాయకులు శేఖర్ రైతులు

## స్టాంటన్‌పురంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం







మనగళం, కర్నూలు సిటీ : కేవీఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ (గార్ల్స్), కర్నూలు ఆధ్వర్యంలో స్టాంటన్‌పురంలో ఎన్.ఎస్.ఎస్. ప్రత్యేక శిబిరం ఉత్సాహంగా సాగింది. చర్చ్ ప్రాంగణంలో డా. షాషావలి, డా. మౌనిక పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు, రక్తపోటు, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా ఆరోగ్య సూత్రాలను సూచించారు. ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రత, వ్యాధి నివారణపై విలువైన సూచనలు చేశారు. ఎం. ఆమని ఎమర్జెన్సీ మెడికల్ విద్యార్థి ఫస్ట్ ఎయిడ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రాథమిక చికిత్స పద్ధతులు గురించి వివరించారు. కార్యక్రమాన్ని ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సి. ప్రభు చరణ్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్. రేష్మ పర్యవేక్షించారు. కార్యక్రమంలో లెక్చరర్లు జి. శ్రీనివాసులు, బి. హిమబిందు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

# సంపాదకీయం

## నెహ్రూ జయంతి:
## భారత భవిష్యత్తుకు వేసిన బాట

**- స్వాతంత్ర్య భారతానికి శిల్పి**
**- వికాసం - విజ్ఞానానికి పునాది**
**- నేటి భారతం - నెహ్రూ విజన్**

స్వతంత్ర భారతదేశ పునాదులు వేయడంలో పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ చూపిన దూరదృష్టి నేటికీ రాజకీయ విధానాలకు, ఆర్థిక లక్ష్యాలకు, విదేశాంగ ధోరణులకు మార్గదర్శిగా నిలుస్తోంది. ఆయనను కేవలం భారత తొలి ప్రధానమంత్రి అని మాత్రమే గుర్తిస్తే చాలదుబీ ఆయన ఆలోచనలు, ప్రణాళికలు, నైతిక విలువలు నేటి భారత నిర్మాణానికి ఒక ప్రమాణంగా మారాయి. ఈ నేపథ్యంలో నేటి భారతం ఆయన కలగన్న విజన్‌కి ఎంత దగ్గరగా ఉంది, ఎక్కడ విరుద్ధంగా ఉంది అనే పరిశీలన జయంతి సందర్భంలో ముఖ్యమవుతుంది.

భారతీయ ప్రజాస్వామ్యం నెహ్రూ నాయకత్వంలో పుట్టిన ధైర్యం మరియు బలంతోనే మొదటి అడుగులు వేసింది. వందల భాషలు, వేర్వేరు మతాలు, ఎన్నో సంస్కృతులు ఉన్న దేశాన్ని ఒకే ప్రజాస్వామ్య బంధంతో కట్టిపడేయడం ఆయన మహత్తర కృషి. ప్రజాస్వామ్యం అంటే కేవలం ఓటు వేయడం మాత్రమే కాదుబీ విమర్శలను వినే ధైర్యం, విభిన్న అభిప్రాయాలకు గౌరవం, సత్యాన్వేషణ, శాస్త్రీయ దృక్పథం ఇవన్నీ ప్రజాస్వామ్య ఆత్మ అని ఆయన భావించారు. నేటి భారత్‌లో కూడా ప్రజాస్వామ్య వాతావరణం పటిష్టంగానే ఉన్నా, అభిప్రాయ భేధాలను రాజకీయ విభజనగా కాక, అభివృద్ధి చర్చగా మార్చుకోవాలని ఆయన చెప్పిన సూచన మరింత అవసరం అవుతోంది.

విదేశాంగంలో నెహ్రూ విశ్వసించిన ప్రధాన సిద్ధాంతం అంతర్జాతీయ శాంతి, సమతుల్యత, మరియు స్వతంత్ర నిర్ణయాలు. ఈ సిద్ధాంతం నుంచే నాన్-అలైండ్ మూవ్‌మెంట్ పుట్టింది. ఏ బ్లాక్‌కీ పూర్తిగా వంగకుండా, భారత ప్రయోజనాలు, నైతిక విలువలు, శాంతి దృక్పథాన్ని ఆధారంగా తీసుకుని ప్రపంచాన్ని చూసే దారిని ఆయన చూపించారు. నేటి భారత విదేశాంగ విధానంలో కూడా అదే ఆత్మ కొనసాగుతున్నా, ప్రపంచ రాజకీయాలు మారినందున కొత్త సవాళ్లు ముందుకొచ్చాయి. నెహ్రూ నమ్మిన శాంతి, సంభాషణ, దౌత్య సామర్థ్యం ఇవి మళ్ళీ కీలకం అవుతున్నాయి.

ఆర్థిక అభివృద్ధిలో నెహ్రూ చూపిన చురుకుదనం కొత్త భారత నిర్మాణానికి పునాదిగా మారింది. ఆయన అభివృద్ధి నమూనా 'మిశ్రమ ఆర్థిక వ్యవస్థ' ప్రభుత్వ రంగం ద్వారా కీలక రంగాల నిర్మాణం, ప్రైవేట్ రంగం ద్వారా ఆవిష్కరణలు, ఉపాధి సృష్టి. భారీ పరిశ్రమలు, డ్యామ్‌లు, పబ్లిక్ ఇన్స్టిట్యూషన్లు ఇవి ఆ కాలంలోని ఆర్థిక శక్తి స్తంభాలు. నేటి భారత్‌లో మాత్రం సేవారంగం, టెక్నాలజీ, స్టార్టప్‌లు ప్రధాన శక్తులుగా మారాయి. అయితే నెహ్రూ పెట్టిన పునాది వల్లనే ఇవి ఎదగడానికి భూమి సిద్ధమైంది. ఆయన అడిగిన అసలైన ప్రశ్న మాత్రం అదే అభివృద్ధి ప్రయోజనం చివరి వ్యక్తికీ చేరుతోందా?

శాస్త్రీయ దృక్పథాన్ని దేశ స్వభావంగా మార్చడం ఆయన గొప్ప లక్ష్యం. మూఢనమ్మకాలు కాకుండా తర్కం, పరిశోధన, విజ్ఞానం ఇవే ప్రగతికి తాళాలు అని ఆయన నమ్మారు. %××ు%లు, పరిశోధనా సంస్థలు, విజ్ఞానాన్ని గౌరవించే సంస్కృతి ఇవన్నీ నేటికీ భారత శక్తిని పెంచుతూనే ఉన్నాయి. అయితే సమాజంలో ఇంకా మూఢాచారాలు, అపోహలు, విభజనలు పాత రూపంలోనే కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో నెహ్రూ కోరుకున్న శాస్త్రీయ ప్రబోధం నేటికీ అమూల్యమైన వారసత్వం. ప్రజాస్వామ్య బలం అంటే కేవలం ఎన్నికల విజయాలు కాదుబీ చట్టసమ్మతమైన హక్కుల రక్షణ, స్వతంత్ర సంస్థల బలం, మీడియా స్వేచ్ఛ, శాంతియుత చర్చా సంస్కృతి. నెహ్రూ దీన్ని భారత ప్రజాస్వామ్యం యొక్క పునాది అని భావించారు. నేటి భారతం వేగంగా ఎదుగుతున్నా, ఈ పునాదులను మరింతగా పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉంది. నెహ్రూ చెప్పినట్టుగానే దేశ శక్తి అంటే ప్రజల ఆలోచనా శక్తి.

నేటి భారత్ ఆయన కలగన్న దారిలో చాలా ప్రయాణించింది. అభివృద్ధి శీఘ్రంగా సాగుతోంది, ప్రపంచ వేదికపై దేశం ప్రభావవంతంగా నిలుస్తోంది. అయితే నెహ్రూ విజన్‌లో ఉన్న విలువలు మానవత, శాస్త్రీయ దృక్పథం, ప్రజాస్వామ్య గౌరవం, ప్రపంచ శాంతి ఇవి నేటి సమాజానికి మరింత కీలకం. నెహ్రూ జయంతి అనేది కేవలం స్మరణ కాదుబీ ఆయన ఆలోచనలను నేటి భారతం మరలా అధ్యయనం చేసి, భవిష్యత్తు పయనంలో దిశానిర్దేశం పొందే రోజు.

## తేలు కాటుతో విద్యార్థిని మృతి



మనగళం, ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు మండల పరిధిలోని దైవందిన్నె గ్రామంలో కురువ సరస్వతి(13)తేలు కాటుతో మృతి చెందారు. కురువ శేఖర్,శకుంతలమ్మ లకు ముగ్గురు కూతుళ్లు, ఓ కుమారుడు ఉన్నాడు. పెద్ద కూతురు సరస్వతి బుధవారం పత్తి పొలంలో పనిచేస్తుండగా తేలు కాటు గురైంది. తల్లిదండ్రులు గ్రామంలో చెట్టు మందు పెట్టించారు. నొప్పి తగ్గకపోవడంతో గురువారం ఉదయం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సరస్వతి ఎనిమిది తరగతి చదుతువుంది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి మట్టి ఖర్చులకు ఐదు వేల రూపాయలు అందించారు. గ్రామ టిడిపి నాయకులు రామాంజనేయులు, రామచంద్ర, ఆంజనేయ, నాగేష్, కృష్ణ, చెవిటి రామాంజనేయులు, నసీర్ బాషా, తిమ్మప్ప, వీఆర్వో వెంకటేశ్వర్లు, సుంకేసుల వెంకట్రాముడు పలువురు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

## మహిళా సమాక్య మండల అధ్యక్షురాలుగా ఏలేశ్వరమ్మ.



మన గళం బనగానపల్లె : నంద్యాల జిల్లా బనగానపల్లె మండల ఏపీ మహిళా సమక్య అధ్యక్షురాలుగా ఏలేశ్వరమ్మ ను ఎన్నుకున్నట్లు ఏపీ మహిళా సమైక్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీదేవి గురువారం అన్నారు. ఈ సందర్భంగా ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీదేవి, రజిత, నంద్యాల పట్టణ కార్యదర్శి సుశీలమ్మ మాట్లాడుతూ దేశంలో,రాష్ట్రంలో, మహిళ హక్కుల కోసం ఏపీ మహిళ సమైక్య అలుపెరుగని పోరాటం చేస్తుందని ఇవాళ దేశంలో, రాష్ట్రంలో ఆడపిల్లల పైన అఘాయిత్యాలు, అత్యాచారాలు, రౌడీ మూకలు ఆడపిల్లలను వేధిస్తూ చిత్రహింసల గురి చేస్తున్నారని అందుకోసమే ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఈ వ్యతిరేక విధానాలపై నిరంతర%శీ% పోరాటం చేస్తుందని అన్నారు. అనంతరం బనగానపల్లె మండల నూతన కమిటీ నీ ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షురాలుగా ఏలేశ్వరమ్మ మండల కార్యదర్శిగా స్వరూప, మరో ఎనిమిది మంది సభ్యులతో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ





మనగళం, కల్లూరు అర్బన్ : కల్లూరు అర్బన్ 20 వ వార్డ్ బీటీఆర్ నగర్ లో అభివృద్ధి పనులకు గురువారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి భూమి పూజ చేశారు. వార్డులో రూ 136.46 లక్షలతో చేపట్టనున్న డ్రైయిన్స్ నిర్మాణాలకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. బీటీఆర్ నగర్ లో రూ. 37.46 లక్షలతో, వాసవి నగర్ వేంకటేశ్వర స్వామి గుడి దగ్గర రూ. 50 లక్షలతో టెలికం నగర్ సచివాలయం దగ్గర రూ. 49 లక్షలతో డ్రైయిన్ నిర్మాణాలు చేపడుతున్నారు. సచివాలయాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే : కల్లూరు అర్బన్ 20 వ వార్డ్ బీటీఆర్ నగర్ లో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన అనంతరం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి టెలికం నగర్ పార్కు లో ఉన్న 51,52 సచివాలయాలను తనిఖీ చేశారు. ఉద్యోగులతో మాట్లాడిన ఎమ్మెల్యే సమయపాలన పాటించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని సూచించారు. కార్యక్రమం లో నగర మున్సిపల్ కమిషనర్ పి విశ్వనాథ్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి,19 వ వార్డ్ ఇంచార్జి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, ఓర్వకల్లు టీడీపీ మండల కన్వీనర్ బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్కే శ్రీనివాస రావు, వార్డ్ నాయకులు శ్రీకాంత్, చాంద్ బాషా, రమేష్ యాదవ్, మహిళా నాయకురాలు వసుంధర,రాములమ్మ,స్వాములు,మరియు మున్సిపల్ అధికారులు, సచివాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన నందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు.



నందవరం నవంబర్ 13 మన గళం న్యూస్ : నందవరం మండల లో ని ఇటీవల కర్నూల్ లోని అవుట్ డోర్ స్టేడియం నందు జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో నందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు శ్రీ. బి.ఎస్ .రామకృష్ణంరాజు గారు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు ఉమాపతి, అబ్దుల్ లతీఫ్ గార్లు తెలిపారు. వాటి వివరాలు:-

యూ -17 800 మాటర్లు పరుగు పందెం నందు %ఎ% కవిత మొదటి స్థానం,

యూ -17 హైట్ జంప్ నందు ఎం ఓంకార్ మొదటి స్థానం యూ -17 లాంగ్ జంప్ నందు బి.చందు రెండవ స్థానం ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఈ విద్యార్థులు జాతీయ స్థాయిలో కూడా రాణించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, బసవరాజు,శేఖరప్ప,ఎల్లప్ప, నరసన్న ,ఉమాదేవి , ప్రమీల,రాజశేఖర్ ,రాఘవేంద్ర, రాజేష్, సుందర సీ. సాగర్, హనుమంతరావు, విజయలక్ష్మి, వాసవాణి పరిమళ, కోటేశ్వరాచారి, ధర్మన్న ,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో ఐదు మండల బీజేపీ అధ్యక్షుల ఎన్నికలు ఘనంగా ముగింపు





మనగళం, పెద్దారవీడు, నవంబర్ 13:
ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని ఐదు మండలాల బీజేపీ మండల పార్టీ అధ్యక్షుల ఎన్నికలు ఈరోజు ఉత్సాహభరితంగా జరిగాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేశారు. నూతనంగా ఎన్నికైన ఐదు మండలాల అధ్యక్షులను నాయకులు అభినందించి, భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఎన్నికల అనంతరం పార్టీ కార్యకర్తలందరూ ఐక్యతతో ముందుకు సాగి, బీజేపీ సిద్ధాంతాలను గ్రామస్థాయిలో ప్రజలకు చేరవేయాలనే సంకల్పం వ్యక్తం చేశారు.

ఇట్లు,
బొచ్చు కోటిరెడ్డి
బీజేపీ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు,
పెద్దారవీడు

# కొత్త వంతెనను పకడ్బందీగా నిర్మిస్తాం

– రాకపోకలకు పాత వంతెనను పునరుద్ధరిస్తాం – ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు – నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి





మనగళం, నంద్యాల: కుందూ నది పాత వంతెన శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. కొత్త వంతెనను పకడ్బందీగా నిర్మిస్తాం అన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని పాత కుందు నది వంతెన ప్రస్తుత స్థితిని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ఆర్డీఓ విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్ శేషన్నతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ కుందూ నది పాత వంతెన శిథిలావస్థకు చేరుకున్న దృష్ట్యా ప్రభుత్వం ఇప్పటికే నూతన వంతెన నిర్మాణానికి భూసేకరణ నిధులు విడుదల చేసిందన్నారు. కొత్త వంతెన పూర్తవడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉందని, అంతవరకు రాకపోకలకు ఇబ్బంది కలగకుండా పాత వంతెనను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం వంతెన సామర్థ్యాన్ని పెంచేందుకు బిటుమినస్ (బిటి) లేయర్ వేసి, వంతెనకు ఇరువైపులా ఇనుప రైలింగులు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఈ పనులు వారం రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. వంతెన దృఢతను దృష్టిలో ఉంచుకుని, తాత్కాలికంగా స్కూల్ బస్సులు, అంబులెన్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలు, రైతుల ట్రాక్టర్లు మాత్రమే ఈ వంతెన మీద వెళ్లేలా అనుమతిస్తామన్నారు. భారీ వాహనాలను మళ్లించే చర్యలు ఇప్పటికే ప్రారంభించామని కలెక్టర్ వెల్లడించారు. కొత్త వంతెన పనులు పూర్తి అయ్యేంత వరకు పాత వంతెన వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, అధికారులు సూచించిన నియమాలను తప్పక పాటించాలని కలెక్టర్ ప్రజలను విజ్ఞప్తి చేశారు. అంతకుముందు, జిల్లా కలెక్టర్ మున్సిపల్ కార్యాలయం వెనుక ఉన్న ఖాళీ స్థలాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ ప్రభుత్వ కార్యాలయ అవసరమైన కొత్త కార్యాలయ భవనాల నిర్మాణం కోసం ఆ స్థలాలను ఉపయోగించే అవకాశాలపై ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.


# నవంబరు 14న శ్రీశైలం లో కోటిదీపోత్సవం




మనగళం శ్రీశైలం : కార్తీకమాసోత్సవాలను పురస్కరించుకుని నవంబరు 14న దేవస్థానం కోటి దీపోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఈ కోటి దీపోత్సవం మొట్టమొదటిసారిగా నిర్వహించడం విశేషం. కోటిదీపోత్సవ నిర్వహణకు గాను గంగాధరమండపం వద్ద ప్రత్యేక వేదిక ఏర్పాటు చేయడం జరిగింది. రేపు (14.11.2025) సాయంత్రం గం.6.30ల నుంచి ఈ కోటిదీపోత్సవం నిర్వహించబడుతుంది. ముందుగా రేపు సాయంత్రం గం.5.00లకు ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త డా. దీవి హయాగ్రీవాచార్యుల వారిచే కోటిదీపోత్సవ విశేషాలు వివరించబడుతాయి. అనంతరం ప్రఖ్యాత నాట్యకళాకారిణి కుమారి లిక్షితాశ్రీ మరియు వారి బృందంచే సంప్రదాయ నృతం నిర్వహించబడుతుంది. ఆ తరువాత కోటిదీపోత్సవ వేదికపై గం.6.30ల నుంచి శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు విశేషపూజలు, కోటిదీపోత్సవం జరిపించబడుతుంది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్లకు దశహారతులుగా ఓంకారహారతి, నాగహారతి, త్రిశూలహారతి, నందిహారతి, సింహహారతి, సూర్యహారతి, చంద్రహారతి, కుంభహారతి, నక్షత్రహారతి, కర్పూరహారతి సమర్పించబడుతాయి దశవిధ హారతుల తరువాత పద్మశ్రీ పురస్కార గ్రహీత – మహాకవి – బృహత్ ద్విసహస్రావధాని బ్రహ్మశ్రీ డా. మాడుగుల నాగఫణిశర్మవారిచే 'శ్రీశైలక్షేత్రం – కోటిదీపోత్సవం' అనే అంశంపై దివ్య ప్రవచన కార్యక్రమం నిర్వహించబడుతుంది.

చివరగా మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ, ఆశీర్వచనంతో కోటిదీపోత్సవ కార్యక్రమం ముగించబడుతుంది. కాగా ఈ ఉదయం దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్‌నాయుడు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు కోటిదీపోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే నిర్ధారించబడిన ప్రణాళికలను అనుసరించి కోటిదీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ముఖ్యంగా ఎలాంటి తోపులాటలు, తొక్కిసలాటలు లేకుండా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు ఉండాలని ముఖ్యభద్రతాధికారిని ఆదేశించారు. భద్రతా విషయమై పోలీసుశాఖ వారి పూర్తి సహాయ సహకారాలు కూడా పొందాలని ఆదేశించారు. అదేవిధంగా భక్తులకు బిస్కెట్లు, మంచినీటిని అందజేస్తుండాలని అన్నప్రసాదవితరణ విభాగాన్ని ఆదేశించారు. భక్తులు కార్యక్రమాన్ని వీక్షించేందుకు వీలుగా తగు ప్రదేశాలలో ఎల్.ఈ.డి స్క్రీన్లను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు.

# ఉపాధి పనుల లక్ష్యాన్ని సాధించాలి



– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

మనగళం, నంద్యాల: జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన అన్ని లక్ష్యాలను వంద శాతం సాధించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉపాధి హామీ పనుల పురోగతిపై ఏపీఓలు, ఏపీడీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ నుండి డ్వామా పీడీ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని విభాగాల్లో ఉపాధి హామీ పనులు ముందంజలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో యావరేజ్ వేజ్ రేట్ పెరగడానికి హౌసింగ్, హార్టికల్చర్, సోక్ పిట్స్ వంటి పనులను ప్రాధాన్యతగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తపల్లి, బండి ఆత్మకూరు, ఆళ్లగడ్డ మండలాలు తక్కువ శాతం పురోగతి సాధించాయని పేర్కొన్నారు. ప్రతి మండలంలో కనీసం వెయ్యి కుటుంబాలకు వంద రోజులు ఉపాధి కల్పిస్తే జిల్లాకు కేటాయించిన మొత్తం లక్ష్యాన్ని చేరుకోవడం సాధ్యమవుతుందని చెప్పారు. పల్లె పండుగ పనులలో భాగంగా గోకులం, సోక్ పిట్స్ వంటి పనుల్లో ఉయ్యాలవాడ, కొత్తపల్లి, ఆళ్లగడ్డ, సిరివెళ్ల మండలాలు తక్కువ పురోగతి సాధించాయని, పురోగతి లేని మండలాలపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాకు 59 వేల కంపోస్ట్ పిట్స్ లక్ష్యం కేటాయించగా ఇప్పటివరకు కేవలం 5 వేల పిట్స్ మాత్రమే పూర్తి అయ్యాయని తెలిపారు. ఇందులో డోన్, ప్యాపిలి, కొలిమిగుండ్ల, రుద్రవరం, కొత్తపల్లి, నందికొట్కూరు, ఆత్మకూరు మండలాలు వెనుకబడ్డాయని పేర్కొన్నారు. హార్టికల్చర్ పనుల్లో కూడా కేటాయించిన లక్ష్యాలను సాధించేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు

మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (13.11.2025) శ్రీ వెంకట అన్నమాచార్య సేవాట్రస్ట్, విశాఖపట్నం వారిచే వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యకార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, మూషికవాహన, లింగాష్టకం, ఆనందతాండవం, శివాష్టకం, నమశ్శివాయతే తదితర గీతాలకు, అష్టకాలకు వైష్ణవీప్రియ, ఇందు, వేదశ్రీ, గీత, మౌనిక తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## కోడుమూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కమిటీలతో ప్రమాణ స్వీకారం చేయించి పార్టీ పటిష్టతకు దిశానిర్దేశం చేసిన కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి





మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు చైర్మన్ డి. విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కోడుమూరు మండల కేంద్రంలోని స్నేహ వినాయక ఫంక్షన్ హాల్ లో తెలుగుదేశం పార్టీ (టీడీపీ)ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే లక్ష్యంతో, కోడుమూరు నియోజకవర్గంలోని 4 మండలాల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది.

మొదటగా తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేసి.. అనంతరం

కొత్తగా ఎన్నికైన 4 మండలాల అధ్యక్షులు, గూడూరు, కోడుమూరు టౌన్ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల సభ్యులు తమ తమ బాధ్యతలను స్వీకరించారు. పార్టీ సిద్ధాంతాలకు, ప్రజలకు విశ్వసనీయంగా పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

ఈ సందర్భంగా ఎంఎల్ఏ బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడంలో ఈ కమిటీలే ముఖ్య పాత్ర పోషించాలని ఉద్ఘాటించారు. "ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి. మన ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి చేరవేయాలి," అని పిలుపునిచ్చారు స్థానిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం పోరాడాలని, ప్రజలకు అండగా నిలవాలని నూతన కమిటీలకు సూచించారు. కూటమి ప్రభుత్వం చేసే మంచి పనుల గురించి వైకాపా చేసే దుష్ప్రచారాలను ఎండగట్టాలని, నియోజకవర్గ ప్రజలకు టీడీపీ మాత్రమే సరైన ప్రత్యామ్నాయం అని నిరూపించాలని వారు తెలియజేశారు ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. నూతన కమిటీల ఏర్పాటుతో కోడుమూరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీకి కొత్త ఉత్సాహం వచ్చిందని కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బెలగల్ లో 23 అడుగులతో నిర్మాణం చేపట్టిన ప్రధాన రహదారి ను 40 అడుగుల వరకు విస్తరణ చేసి రోడ్డు వేయాలి- సిపిఎం డిమాండ్



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా బెలగల్ లో వేస్తున్న రోడ్డును 40 అడుగుల కు విస్తరణ చేసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని బెలగల్ లో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సంఘాల తో కలిసి అంబేద్కర్ విగ్రహం దగ్గర రాస్తారోకో కార్యక్రమం చేపట్టడం జరిగింది రాస్తారోకో అనంతరం అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి ర్యాలీగా వచ్చి స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన తెలిపి ఎమ్మార్వో వెంకటలక్ష్మి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది,, రాస్తారోకో కార్యక్రమంలో సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జే, మోహన్, బెలగల్ గ్రామ సర్పంచ్ పాండురంగన్న, ప్రజా సంఘాల నాయకులు జోజి, వెంకటేష్, సిఐటియు నాయకులు, ఖాజా హుస్సేన్ లు మాట్లాడుతూ


సి బెళగల్ గ్రామంలో ఉన్న ప్రధాన రహదారి గత 40 సంవత్సరాల క్రితం వేశారని, రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారడంతో ఈ రోడ్డు మార్గంలో ప్రయాణించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, రోడ్డు నిర్మాణం చేపట్టాలని సిపిఎం పార్టీ అనేక ఉద్యమాలు చేపట్టిందని, సిపిఎం పోరాటం ప్రజల ఇబ్బందులను గుర్తించి ప్రస్తుత ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కేడీసీసీబీ చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి చొరవతో కొత్త రోడ్డు నిర్మాణం ప్రారంభించారని, కానీ ఈ రోడ్డు కేవలం 23 అడుగులతో నిర్మాణం చేపడుతున్నారని, ఈ రోడ్డు అటు ఎమ్మిగనూరు, ఇటు కర్నూలుకు ప్రధాన రహదారిగా ఉన్నదని, ఈ రోడ్డు మార్గంలో భారీ వాహనాలు, గ్రామీణ ప్రాంతాలతో వచ్చే ప్రయాణికులతో నిత్యం రద్దీగా ఉంటున్నదని, అటువంటి రోడ్డును 40 అడుగులకు విస్తరణ చేసి రోడ్డు మధ్యలో డివైడర్ ఏర్పాటు చేస్తే ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని, గతంలో రోడ్డు చిన్నగా ఉండడంతో అనేక ప్రమాదాలు జరిగి ప్రజలు చనిపోవడం జరిగిందన్నారు రోడ్డు చిన్నగా ఉండటంతో బెలగల్ బస్టాండ్లో హమాలీ కార్మికుడు టిప్పర్ కింద పడి మృతి చెందిన సంఘటన జరిగిందన్నారు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే రోడ్డు వెడల్పు చేయడమే పరిష్కారమని వారు తెలియజేశారు బెలగల్ లో జరిగిన ప్రమాదాలను,పెరుగుతున్న ప్రయాణాల రద్దీని,దృష్టిలో ఉంచుకొని రోడ్డును 40 అడుగుల వరకు విస్తరణ చేపడితే ప్రమాదాలు నివారించ వచ్చని, ఆ రకంగా బేలగల్ అభివృద్ధి చెందుతుందని, బెలగల్ గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే మరియు అధికారులు రోడ్డు విస్తరణను పెంచాలని, అదేవిధంగా నాణ్యతతో కూడిన రోడ్డు నిర్మాణం చేపట్టకపోతే ఉద్యమిస్తామని, అదేవిధంగా బెలగల్ బస్టాండ్ లో మహిళలకు మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బస్టాండ్ సెంటర్లో మహిళల కోసం మరుగుదొడ్ల నిర్మించి మహిళల ఇబ్బందులు తొలగించాలని, వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు భాస్కర్, రాముడు, జనసేన నాయకులు, సిఐటియు నాయకులు జైలు, మాబు, హమాలి సంఘం నాయకులు ప్రభుదాస్, నాగన్న, గోపాల్, రఘు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# మండల సర్వసభ్య సమావేశంలో అధికారుల అవినీతి అక్రమాలపై ధ్వజమెత్తిన సర్పంచులు



- వాడి వేడిగా డోన్ లో మండల సర్వసభ్య సమావేశం ప్రత్యేకంగా రెవిన్యూ లోనే భారీగా అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని రెవెన్యూ డిప్యూటీ తాసిల్దార్ ను నిలదీసిన సర్పంచులు
- మండల సర్వసభ్య సమావేశానికి కిందిస్థాయి అధికారులు హాజరు కావడం జరిగింది.





మన గళండోన్ పట్టణంలోని డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయం నందు గురువారం ఎంపీపీ రేగాటి రాజశేఖర్ రెడ్డి ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డిల, జడ్పిటిసి బద్దల రాజకుమార్ వీరి అధ్యక్షతన డోన్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ శాఖలకు సంబంధించి పూర్తి నివేదికలతో హాజరయ్యారు. వారు మండలంలో ప్రజలకు ప్రభుత్వం తరఫున చేసిన చేస్తున్న పనుల గురించి తెలియజేశారు. ఈ సమావేశం చలికాలం అయినప్పటికీ వేడివేడిగా సర్వసభ్య సమావేశం జరగడమైనది. ఈ సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు హాజరు కావడం జరిగింది. సర్పంచులు ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారుల అవినీతి అక్రమాలపై గుమ్మకొండ సర్పంచ్ దశరథ రామ్ రెడ్డి, ధ్వజమెత్తారు. ప్రత్యేకంగా రెవెన్యూ డిపార్ట్మెంట్ ని ఎండగట్టారు. ప్రతి పనికి ఒక రేటు కట్టి, మోటివేషన్, డెత్ సర్టిఫికెట్, బర్త్ సర్టిఫికెట్లు, రైతు పాసుబుక్కులకు కూడా రైతుల తో ముక్కు పిండి వసూలు చేస్తున్నారని మరియు ఇంటి గృహ నిర్మాణాలకు సంబంధించి హౌసింగ్ ఏఈ కి ప్రత్యేకంగా పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి బిల్డింగులు వచ్చే విధంగా చూడాలని తెలిపారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పాలు గుడ్లు సరిగా ఇవ్వడం లేదని తెలిపారు. ఆవుల దొడ్డి సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధి హామీలు మూడు సంవత్సరాల క్రితం కట్టుకున్న ఎస్ డబ్ల్యూ పిసి కు ఇంతవరకు బిల్లులు చేయలేదని ఉపాధి ఏపీఓను నిలదీశారు. రీ సర్వేలో రస్తాలు కూడా సపరేట్గా ఎల్పీ నెంబర్లు ఇచ్చారని రెవెన్యూ అధికారిని నిలదీశారు. తిమ్మాపురం సర్పంచ్ సుంకులమ్మ మాట్లాడుతూ సచివాలయానికి సంబంధించిన అగ్రికల్చర్ అధికారులు రైతు పొలాలను కూడా చూడడం లేదని మండల సర్వసభ్య సమావేశంలో లేవనెత్తారు. వెలుగులో పొదుపు లక్ష్మి గ్రూపులు నడిపించే వి ఏ వోలు చనుగొండ్ల, మిద్దపల్లి, కొత్త బురుజు, కమలాపురం గ్రామాలలో భారీగా అవినీతిఅక్రమాలకు పాల్పడుతున్నారని సభలో ఏపీఎం మల్లికార్జున ను సర్పంచులు నిలదీశారు. ఈ సమావేశానికి సర్పంచులు, అన్ని శాఖల అధికారులు ఎంపీటీసీలు జడ్పిటిసి పాల్గొన్నారు.

# చండీ హెూమంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే



మనగళం, ఎమ్మిగనూరు : కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులోని వివర్స్ కాలనీ మైదానం లో 87వ విశ్వశాంతి మహాయాగ మహెూత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. 14 రోజుల పాటు సాగే ఈ మహాయాగ మహెూత్సవాలలో భాగంగా 13 వ రోజు గురువారం నిర్వహించిన చండీ హెూమాలలో ఎంఎల్ఏ బీ.వి జయనాగేశ్వరరెడ్డి తో కలిసి ఎంపీ బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు. చండీ హెూమం చేసిన ఎంపీ, ఎంఎల్ఏ లు, అనంతరం పూజలు చేసి ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.

# సురేంద్ర నాయుడు కుటుంబానికి మంత్రి నారా లోకేష్ భరోసా..!!

- ఆస్పరి టిడిపి యువ నాయకుడు వాల్మీకి ఓబులేష్ నాయుడు.



(మన గళం ఆలూరు): ఆలూరు నియోజకవర్గంలో కర్నూలు జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి వాల్మీకి సురేంద్ర కుటుంబాన్ని ఆదుకోవాలని, ఉండవల్లి నివాసంలో రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ ను కలిసి తమ సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా వాల్మీకి ఓబులేష్ నాయుడు మాట్లాడుతూ, నా అన్న తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశాడు. ప్రజల్లో సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేపట్టారని తెలిపారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకల్లో మా అన్న జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి వాల్మీకి సురేంద్ర నాయుడు గుండెపోటుతో మరణించడం జరిగింది. ఉండవల్లి నివాసంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ని కలిసి కుటుంబానికి న్యాయం చేసి, టీడీపీ పార్టీలో ( నామినేటెడ్ పదవి ) తగిన స్థానం కల్పించి అన్ని విధాలుగా ఆదుకోవాలని విన్నవించినట్లు యువ నాయకుడు వాల్మీకి ఓబులేష్ నాయుడు గురువారం విలేకరుల సమావేశంలో తెలిపారు. రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ మీ కుటుంబాన్ని ఆదుకుంటామని, తప్పకుండ న్యాయం చేస్తానాని హామీ ఇచ్చినట్లు తెలిపారు అలాగే త్వరలో సురేంద్ర నాయుడు కుటుంబాన్ని పిలిపించి మాట్లాడుతానని అన్ని విధాలుగా సాయం చేస్తామని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ఆస్పరి మండలం తెలుగు యువత అధికార ప్రతినిధి ఓబులేష్ నాయుడు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా మోర్చా అధ్యక్షురాలుగా నిషిధ రాజు







మనగళం, ప్రత్యేక ప్రతినిధి : మహిళా మోర్చా నూతన రాష్ట్ర అధ్యక్షురాలుగా నిషిధ రాజు ఎంపికయ్యారు. ఈ మేరకు గురువారం తిరుపతిలో నిషిధ రాజు బాధ్యతల స్వీకరణ కార్యక్రమం అంగరంగవైభవంగా జరిగింది. కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ, శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు తదితర నాయకులతో కలిసి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిషిధ రాజుకు వారు శు భాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా బీజేపీ నాయకులు సైతం ఆమెకు బొకేలు అందజేసి అభినందనలు తెలిపారు. పెద్దఎత్తున తరలివచ్చిన మహిళలు నిసిధరాజుకు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. అందరి సహకారంతో తనకు అప్పగించిన బాధ్యతలను అంకితభావతో నిర్వర్తిస్తానని ఈ సందర్భంగా మహిళా మోర్చా నూతన రాష్ట్ర అధ్యక్షురాలు నిషిధ రాజు పేర్కొన్నారు

# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోట్ల



మన గళండోన్ పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన మొత్తం రూ.34,19,232/-(ముప్పై నాలుగు లక్షల 19 వేల రెండు వందల ముప్పై రెండు రూపాయలు) విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొని, లబ్ధిదారులకు స్వయంగా చెక్కులను అందజేశారు. ఈ నిధులు ముఖ్యంగా ఆరోగ్య సంబంధిత చికిత్సల కోసం మంజూరైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రజల అవసరాలను గుర్తించి వారికి అవసరమైన సాయం అందించడం ప్రభుత్వ బాధ్యత. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఊరట కలిగించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోంది అని ,ప్రతీ అర్హులైన పౌరుడు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందేలా మా కృషి కొనసాగుతుంది. ప్రజల సౌఖ్యం, ఆరోగ్యం, అభివృద్ధి మా ప్రాధాన్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# తాగునీటి సమస్యలు తలెత్తకూడదు



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : తాగునీటి సమస్య తలెత్తకూడదని, ఆ దిశగా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి ఈవోఆర్డీలను ఆదేశించారు. గ్రామాల్లో ఇంటింటి నుండి చెత్త సేకరణ సక్రమంగా జరగాలన్నారు. గురువారం కలెక్టరేట్ నుండి ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్ లు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు,డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్లు, డిపివో, డివిజనల్ పంచాయతీ అధికారులతో కలెక్టర్ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ చర్చించారు. తాగు నీరు, పారిశుద్ధ్య, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటింటి చెత్త సేకరణ అంశంపై ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ సేకరించడం జరుగుతోందన్నారు. కోసిగి, ఆదోని, ఎమ్మిగనూరు, కౌతాళం, ఆస్పరి మండలాలు చివరి 5 స్థానాల్లో ఉన్నాయని, చెత్త సేకరణ సక్రమంగా జరగాలని కలెక్టర్ ఆయా మండలాల ఈవోఆర్డీ లను ఆదేశించారు. జిల్లాలో నిర్మాణంలో వివిధ దశల్లో ఉన్న 63 సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ లను త్వరితగతిన పూర్తి చేయాలని డిపివో ను ఆదేశించారు. అలాగే పట్టణాల్లో కూడా ఇంటింటి చెత్త సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా ఉండాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. పట్టణాల్లో వీధి కుక్కలకు, వ్యాక్సినేషన్, శస్త్రచికిత్స లు చేయించాలన్నారు. మండలాల్లో కూడా ఈ ప్రక్రియలు నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిపివో ను ఆదేశించారు. ప్రత్యేకించి గ్రామాల్లో తాగునీటి సమస్య ఉండకూడదన్నారు. ఆలూరులో నీటి సమస్య ను ప్రస్తావిస్తూ నీరు వృథా కాకుండా అన్ని కాలనీలకు నీటిని సమానంగా పంపిణీ చేసేలా చూడాలన్నారు. పంచాయతీ సెక్రటరీలు, లైన్ మెన్ లకు ఈ అంశంపై బాధ్యతగా వ్యవహరించేలా ఆదేశాలు జారీ చేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ ని ఆదేశించారు. వేసవిలో నీటి సమస్యలు రాకుండా మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓ లు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వాటర్ ట్యాంకుల వద్ద పరిశుభ్రత ఉండేలా చూడాలన్నారు. జల్ జీవన్ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పనులను పూర్తి చేయాలన్నారు. ఆయా మండలాల్లో ఎఫ్ఎస్టీపీ ల ఏర్పాటుకు భూమిని కేటాయించాలని కలెక్టర్ ఆర్డీవో లను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈవో నాసర రెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ ఈ మనోహర్, హౌసింగ్ పీడీ చిరంజీవి, డీపీఓ భాస్కర్, పబ్లిక్ హెల్త్ ఈఈ చంద్రమోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# 58వ గ్రంథాలయ వారోత్సవాలు గోడ పత్రికలు ఆవిష్కరించిన, ఎంపీడీఓ మద్దిలేటి..!!

- ఆలూరు శాఖా గ్రంథాలయాధికారి కె.విజయభాస్కర్.



( మన గళం ఆలూరు ): ఆలూరు శాఖా గ్రంథాలయం మరియు మొలగవల్లి గ్రంథాలయ అధికారి తెలియచేయడం ఏమనగా ఈ నెల 14/11/2025 నుండి 20/11/2025 వరకు, వారం రోజులు పాటు 58 వ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ వారోత్సవాల్లో ముఖ్య అధితులుగా ఆలూరు ఎంపీడీఓ మద్దిలేటి, మరియు ఎంఈఓ కోమలదేవి ను ఇరువురిని ఆహ్వానించారు. 58వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులను, విద్యార్థులను మరియు పాఠకులను వారం రోజులు పాటు జరిగే కార్యక్రమాలను జయప్రదం చేయవలసిందిగా కోరారు. అనంతరం ఎంపీడీఓ మద్దిలేటి చేతులమీదుగా వారోత్సవాల గోడ పత్రికలు మరియు కరపత్రాలు పత్రికలను ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలూరు శాఖా గ్రంథాలయం మరియు మొలగవల్లి గ్రంథాలయ అధికారి కె. విజయభాస్కర్, మరియు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310